




సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

ప్రజాశక్తి-నెల్లూరు: రాష్ట్ర ప్రభుత్వం వారి ఆదేశానుసారం వారు నిర్దేశించిన సూచనల మేరకు ప్రతి నెలా మూడవ శుక్రవారం నగర పాలక సంస్థలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు/కార్మికుల సమస్యల పరిష్కారానికి నిర్వహిస్తున్న గ్రీవెన్స్ డే ద్వారా ఉద్యోగుల సమస్యలకు పరిష్కారాలను అందించాలని కమిషనర్ వికాస్ మర్మత్ అధికారులను ఆదేశించారు. కార్పొరేషన్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ విభాగంలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని ఉద్యోగులు/కార్మికులనుంచి వినతి పత్రాలు స్వీకరించారు. విజ్ఞప్తులను సంబంధిత విభాగం అధికారులకు అందచేసి వెంటనే పరిష్కరించాలని కమిషనర్ ఆదేశించారు. గ్రీవెన్స్ డేలో అప్లాస్ విభాగం - 17, అకౌంట్స్ - 4, సి సెక్షన్ - 2, ఇంజినీరింగ్ - 1, హెచ్ సెక్షన్ -1 ఈ సందర్భముగా మొత్తం 25 అర్జీలు అందాయని కమిషనర్ తెలియజేశారు.



మాట్లాడుతున్న కమిషనర్

కార్మికుల సంక్షేమం కోసమే వెల్ఫేర్ బోర్డు

..18 రాష్ట్రాల నుంచి ప్రతినిధులు
..మూడు రోజులు సమావేశాల నిర్వహణ
-సిడబ్ల్యుఎఫ్ఐ జాతీయ ఉపాధ్యక్షులు ఎం.సాయిబాబు



మాట్లాడుతున్న సిడబ్ల్యుఎఫ్ఐ జాతీయ ఉపాధ్యక్షులు సాయిబాబు

ప్రజాశక్తి-నెల్లూరు

అసంఘటిత, భవన నిర్మాణ రంగం కార్మికుల సంక్షేమం కోసం పోరాటం చేసి బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యాక్టును సాధించు కున్నామని, ఈ యాక్టును అనుసరించి పలు రాష్ట్రాల్లో వెల్ఫేర్ బోర్డులను ఏర్పాటు చేసుకున్నట్లు సిడబ్ల్యుఎఫ్ఐ జాతీయ ఉపాధ్యక్షులు ఎం. సాయి బాబు పేర్కొన్నారు. నెల్లూరు నగరంలోని జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో జరుగుతోన్న సిడబ్ల్యుఎఫ్ఐ 69వ వర్కింగ్ కమిటీ సమావేశాల మొదటి రోజును కార్యక్రమంలో భాగంగా నాయ కులు విలేకర్ల సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా సిడబ్ల్యు ఎఫ్ఐ జాతీయ ఉపా ధ్యక్షులు ఎం.సాయిబాబు మాట్లా డుతూ నగరంలో జరుగుతోన్న ఈ సమావేశాలకు 18 రాష్ట్రాల నుంచి నిర్మాణ కార్మిక సంఘం ప్రతినిధులు హాజరయ్యారన్నారు. దేశంలో వ్యవసాయ రంగం తరువాత అతి పెద్ద రంగం భవన నిర్మాణరంగ మన్నారు. ఈ నిర్మాణ రంగంలో రిజిష్టర్ అయిన కార్మికులు సంఖ్య 5 కోట్లకు పైగా ఉన్నారన్నారు. రిజిష్టర్ కాకుండా అనేక ప్రాంతాల్లో పనిచేస్తున్న నిర్మాణ కార్మికులు, వ్యవసాయ రంగం కుటుంబపడిన తరువాత పట్టణ ప్రాంతానికి వలస వెళ్తున్న కార్మికులు, ఉపాధి కోసం ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి వలస వెళ్తున్న కార్మికులను కలుపు కుంటే దాదాపుగా 8 కోట్ల మంది కార్మికులు నిర్మాణ రంగంలో పనిచేస్తున్నా రన్నారు. కేంద్రంలో అధికారంలోని బిజెపి ప్రభుత్వం 75 సంవత్సరాల స్వాతంత్య్రం గురించి మాట్లాడుతుందన్నారు. దేశంలోని జిడిపికి సుమారుగా 14 శాతం నిర్మాణ రంగం నుంచి ప్రభుత్వ ఖజానాకు డబ్బు వస్తుంద న్నారు. అటువంటి రంగంలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు అమలు కావడం లేదన్నారు. ఉద్యోగ భద్రత లేదని, కనీసం నెలలో 30 రోజులకు పని దొరుకుతుందన్న భరోసా లేద న్నారు. కార్మికులందరూ అసంఘ టిత, భవన నిర్మాణ రంగం ప్రభు త్వాలు పెట్టుబడులు పెడుతున్నటు వంటి అనేక నిర్మాణ రంగాలు అవి ఇరిగేషన్ ప్రాజెక్టులు, పరిశ్రమల నిర్మాణం కావచ్చు అన్నారు.కార్మికుల సమ స్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు చేసిన ఫలితంగా బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యాక్టు ను 1996లో సాధించు కోగలిగామన్నారు. నిర్మాణ రంగంలో ప్రయివేట్ పెట్టుబడుల , కార్పొరేట్ కంపెనీల ఆధిపత్యం పెరిగిందో వారు విలువలను తగ్గించి చూపిస్తూ ప్రభు త్వానికి సెస్స్ చెల్లించడం లేదన్నారు. అత్యధిక రాష్ట్రాల్లో వెల్ఫేర్ బోర్డుపై అధికా రంలో ఉన్న ప్రభుత్వాలు పెత్తనం ఎక్కువైపోయిందన్నారు. అధికారంలోని రాజకీయ పార్టీలు తమ స్వార్థపూరిత ప్రయోజనాల కోసం ఈ వెల్ఫేర్ బోర్డు నిధులను వాడుకోవడం దుర్మార్గమన్నారు. దీని ఫలితంగా కార్మికుల పెండింగ్ సమస్యలు పనిప్రాంతంలో మరణిం చిన కార్మికులకు సంబం ధించిన క్లైమ్స్, సహజ మరణాలకు సంబం ధించిన క్లైమ్‌లు ఇలా అనేకం) పరిష్కారానికి నోచుకోవడం లేదన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు కార్మికులకు చెల్లిం చాల్సిన సుమా రుగా 10వేల క్లైమ్స్ నెలల తరబడి పెండింగ్‌లో ఉన్నా యన్నారు. ఏపి ప్రభుత్వం గడిచిన మూడు సంవత్సరాల క్రితం 12,14 నెంబర్ల జీఓలను విడుదల చేసి వెల్ఫేర్ బోర్డుకు చెందిన నిధలను నిలుప ుదల చేయాలని ఆదేశించిం దన్నారు. వాస్తవానికి పార్లమెంట్ చట్టం ద్వారా ఏర్పాటు చేసిన బోర్డుపై రాష్ట్ర ముఖ్యమంత్రి ఏకపక్ష నిర్ణయంతో జిఒ విడుదల చేయడం పరిశీలిస్తే ఇది అప్రజాస్వామికమై నటువంటి చర్య మరొకటి లేదన్నారు. దీని వల్ల రాష్ట్రంలోని 35 లక్షల మంది నిర్మాణ రంగంలోని కార్మికులు సమస్యలు ఎదుర్కొంటు న్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్లను ఆసరాగా తీసుకొని రాష్ట్ర ప్రభుత్వం యథ ేచ్ఛగా ఈ పద్ధతులకు తెగబడుతు న్నారన్నారు.
ఎపి బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ పెడరేషన్ రాష్ట్ర గౌరవా ధ్యక్షులు వి.ఉమామహేశ్వరరావు మాట్లా డుతూ నిర్మాణ రంగం అభివృద్ధి జరగడం వల్లనే దేశాభివృద్ధి జరుగుతుందన్నారు. అందుకు మన దేశంలో ప్రభుత్వ పాలన సాగుతుం దన్నారు. నిర్మాణ రంగానికి కేటా యించే నిధులన్నింటిని అర్థాం తరంగా నిలిపివేశారన్నారు. రాష్ట్ర ంలో 36 ప్రాజెక్టుల నిర్మాణ పనులు జరుగుతున్న నేపథ్యంలో సెస్స్ రూపంలో 250 కోట్ల రూపాయలు వసూలు చేయాల్సి ఉంటే ప్రభుత్వాలు ఆ దిశగా ఆలోచన చేయలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చట్టాన్ని ఉల్లంగిస్తుందన్నారు. భవన నిర్మాణ కార్మికులకు సంబంధించిన రూ.2500కోట్లు ఉంటే నిర్మాణ రంగ కార్మికులకు ఒక్క పైసా ఖర్చు చేసిన పాపాన పోలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఉంటే ప్రస్తుతం జరగనున్న అసెంబ్లీ సమావేశాల్లో భవన నిర్మాణ రంగం కార్మికుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకొనే విధంగా నిర్ణయాలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.సమావేశంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.అజయ్ కుమార్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అల్లాడి గోపాల్, సిఐటియు నగర కార్యదర్శి జి.నాగేశ్వరరావు పాల్గొన్నారు.



మృతుల చిత్రపటాలకు నివాళు లర్పిస్తున్న సిఐటియు జాతీయ అధ్యక్షురాలు హేమలత



పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-నెల్లూరు

ఈపిఎస్ -95 పెన్షనర్లు తమకు ప్రభుత్వం కనీస పెన్షన్ రూ.9వేలు అందజేయాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ఎదుట నిరాహార దీక్ష చేపట్టారు. జాతీయ ఈపిఎస్ -95 పెన్షనర్ల సమన్వయ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు శు క్రవారం నగరంలో ఏపిఆర్‌పిఏ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ నిరాహార దీక్ష శిబిరాన్ని ఏపిఆర్‌పిఏ రాష్ట్ర కమిటీ సభ్యులు సిహెచ్ నాగభూషణం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడాదిలో రెండు సార్లు కరువు భత్యం అందజే యాలని,ఈపిఎస్ 95 పెన్షనర్ల కుటుంబాలకు రేషన్ కార్డు, ఉచిత వైద్యసేవలు అందజేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏపిఆర్‌పిఏ జిల్లా కమిటీ సభ్యులు జి.శంకరయ్య, కార్యదర్శి జి.చంద్రమౌళీలు మాట్లాడుతూ ఈపిఎఫ్ఒ రీజినల్ కార్యాలయాల్లో ఖాళీలను భర్తీ చేయాలని, పెన్షన్ నిధిని ప్రయివేటీకరణ చేయడం దారుణమన్నారు. కోర్టు తీర్పుల సారాంశాన్ని బహిర్గతం చేయాలని కోరారు. పెన్షనర్లు చేస్తున్న నిరాహార దీక్షా శిబిరానికి ఆర్‌టిసి ఎస్ డబ్ల్యుఎఫ్ నాయకులు కట్టా సుబ్రహ్మణ్యం పాల్గొని నిరాహార దీక్షకు సంఘీభావం తెలియజేశారు. సమస్యల పరిష్కారం కోసం చేసే పోరాటాలకు తమ సంఘం పూర్తి మద్దతు ఇస్తుందన్నారు. అనంతరం ఏపిఆర్‌పిఏ జిల్లా కమిటీ నాయకులు కలెక్టరేట్ లోని పరిపానాధికారికి వినతిపత్రాన్ని అందజేసి , పెన్షనర్ల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ నిరాహార దీక్ష శిబిరంలో విజయాడైరీ పెన్షనర్లు టి.దశరథరామయ్య, డి.ఉదయభాస్కర్, ఆర్‌టిసి రంగం నుంచి ఎంఆర్‌రెడ్డి, పి.సుబ్ర హ్మణ్యం, లక్ష్మిపతి, పి.సుబ్రహ్మణ్యం, వి.పి.నరసింహారెడ్డి, మైకా మైన్స్ రంగం నుంచి జి.సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

మేయర్‌ను ఆహ్వానిస్తున్నాం..

ప్రభుత్వం, పార్టీ సహకారం ఉంటుంది
వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

మేయర్ పి. స్రవంతి సొంత పార్టీ వైసిపిలోకి రావడం ఆనందమని, ప్రభుత్వం, పార్టీ పూర్తి సహకారం ఉంటుందని ఆపార్టీ జిల్లా అధ్యక్షులు , ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మాగుంట లేవుట్‌లోని వైసిపి జిల్లా కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. మేయర్ స్రవంతి, ఆమె భర్త జయవర్ధన్ విపిఆర్ సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్నారు. తొలుత వైఎస్ విగ్రహానికి పూలమాల వేసి, నివాళి అర్పించారు. అనంతరం విపిఆర్ మాట్లాడుతూ మేయర్ స్రవంతి తన తప్పును తెలుసుకుని తిరిగి వైసీపీలోకి రావడం మంచి విషయమన్నారు. మేయర్‌గా స్రవంతికి అవకాశం ఇచ్చింది సిఎం జగన్‌గారేనన్నారు. ఆ విషయాన్ని తెలుసుకుని తిరిగి సొంత గూటికి వచ్చిన స్రవంతికి అభినందనలు తెలిపారు. స్రవంతికి పార్టీలో ఎంతో భవిష్యత్తు ఉందని, రాబోయే ఎన్నికల్లో పార్టీ నాయకులతో కలిసి పనిచేయాలన్నారు. వచ్చే 2024 సార్వత్రిక ఎన్నికల్లో నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ గెలుపునకు శక్తివంచన లేకుండా పనిచేయాలన్నారు. అటు రూరల్ ఎమ్మెల్యేగా పోటీ చేయనున్న ఆదాల ప్రభాకర్‌రెడ్డి, ఎంపిగా పోటీ చేయనున్న తనకు పార్టీ నాయకుల గెలుపునకు స్రవంతి పాటుపడాలని ఆకాంక్షించారు. అదేవిధంగా పార్టీలో ఉన్న అందరు నాయకులను, అధికారులను కలుపుకొని నగరాభివద్ధికి కషి చేయాలని సూచించారు.



మేయర్‌కు కండువా కప్పి ఆహ్వానిస్తున్న వేమిరెడ్డి

తప్పు తెలుసుకున్నాను...మేయర్ స్రవంతి

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన అవకాశంతోనే తాను మేయర్ అయ్యాయని, ఇటీవల జరిగినా రాజకీయ పరిణామాలతో తాను టిడిపిలోకి వెళ్లానని, ఇప్పుడు తన తప్పు తెలుసుకొని తిరిగి పార్టీలోకి వస్తున్నానన్నారు. వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సహకారంతో పార్టీ విజయానికి, జగన్ సిఎం కావడానికి పని చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపి ఆదాల ప్రభాకర్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్, జెడ్‌పి చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, మాజీ డీసీసీబీ ఛైర్మన్ ఆనం విజయకుమార్‌రెడ్డి, మహిళా అధ్యక్షురాలు మొయిళ్ల గౌరి, ఇతర కార్పొరేటర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీల్లో నిర్మాణ పనులు వేగవంతం

ప్రజాశక్తి-నెల్లూరు

జగనన్న కాలనీ లే అవుట్ల నిర్మాణ పనులను వేగవంతం చేసేందుకు త్వరితగతిన పూర్తి చేయాలని హౌసింగ్ విభాగం అధికారులను నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ ఆదేశించారు. జగనన్న కాలనీల నిర్మాణ పనుల పురోగతిపై హౌసింగ్ విభాగం, విద్యుత్తు, నగర పాలక సంస్థ అధికారులతో స్థానిక వెంకటేశ్వరపురంలోని లే అవుట్‌ను కమిషనర్ శు క్రవారం పరిశీలించారు. జగనన్న కాలనీ లే అవుట్లలో అవసరమైన మంచినీటి కుళాయిలు కనెక్షన్లు, విద్యుత్ మీటర్ల ఏర్పాటు, రోడ్ లెవెలింగ్ పనులు, పెయింటింగ్, ఇతర నిర్మాణాలు వంటి మౌలిక సదుపాయాలు, ఇతర వసతులను కల్పించి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, కాంట్రాక్టర్లు, అధికారులను కమిషనర్ ఆదేశించారు. 2



మాట్లాడుతున్న కమిషనర్



మాట్లాడుతున్న కంచర్ల రామయ్య

పిసిబి వర్క్ షాపు ముంగింపు

ప్రజాశక్తి-కందుకూరు: దృష్టి కేంద్రీకరణ, సహనం లాంటి నైపుణ్యాలు, విద్యార్థుల విజయ సాధనకు మార్గదర్శకమవుతాయని విశిష్ట ఎండి సాయి సందీప్ ఉద్బోధించారు. ఫైనల్, ప్రీ ఫైనల్ ఇయర్ డిప్లొమా విద్యార్థులకు శుక్రవారం జరిగిన పిసిబి వర్క్ షాపు ముంగింపు సభలో ఆయన మాట్లాడారు. తాను ఊహించిన దానికంటే ప్రకాశం విద్యార్థులు సబ్జెక్టు నేర్చుకోవాలన్న ఆసక్తి కనబరిచారాన్నరు.అతిధిగా హాజరైన కరస్పాండెంట్ కంచర్ల రామయ్య మాట్లాడుతూ ఇలాంటి వర్క్ షాప్ ల పట్ల ఆసక్తి ఉంటే నిర్వహించడానికి ప్రకాశం యాజమాన్యం సిద్ధంగా ఉన్నారన్నారు. ఉద్యోగాలకు పరిమితం కాకుండా స్టార్ట్-అప్ కంపెనీల స్థాపనకు వచ్చేవారికి ఆర్థిక వనరుల కల్పనకు కాలేజీ యాజమాన్యం సహాయపడుతుందని విద్యార్థుల హర్షద్వానాల మధ్య వెల్లడించారు. పిసిబి, సెన్సార్ల తయారీకి అవసరమైన నైపుణ్యాలను గడించాలని కోరారు.వర్క్ షాప్‌లో ప్రతిభ కనబరిచిన డిప్లమో విద్యార్థులకు ఐఎస్ఓ గుర్తింపు మెరిట్ సర్టిఫికెట్స్ ను, క్విజ్ లో గెలిచిన విద్యార్థులకు మెడల్స్ ను సాందీప్, రామయ్య అందజేశారు.కార్యక్రమంలో విశిష్ట సంస్థ ట్రైనర్స్ శాస్త్రి, అనంత, విష్ణు, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి. హెచ్ రవికుమార్, ఈసీఈ ప్రొఫెసర్ వికె రావు, మస్తాన్‌వలి, రసూల్, షరీఫ్‌లు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో ఆరోగ్యం

ప్రజాశక్తి-కందుకూరు: సంపూర్ణ పోషక పదార్థాలు ఉన్న ఆహారం తీసుకుంటే ఆరోగ్యకరంగా ఉంటారని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ శర్మిష్ట అన్నారు.శుక్రవారం మండలం మాచవరం లోని అంగన్‌వాడీ సెంటర్ 5 లో నిర్వాహించిన పోషణ మాసోత్సవం కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా తల్లుల, గర్భిణులనుద్దేశించి శర్మిష్ట మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక లవణాలు కలిగిన ఆహార పదార్థాలు గురించి తెలిపారు.గర్భవతులుగా నమోదైన దగ్గర నుండి అంగన్‌వాడీ కేంద్రంలో ఇచ్చే వివిధ రకాల ఆహార పదార్థాలు తీసుకొని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ ప్రభావతి, పిహెచ్‌సి సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు, పిల్లల తల్లులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిడిపిఒ శర్మిష్ట

అర్ధరాత్రి అగ్నిప్రమాదం

-మహిళకు తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు: అర్ధరాత్రి సంభవించిన అగ్నిప్రమాదంలో ఓ గిరిజన మహిళ తీవ్రంగా గాయపడింది. ఈ ఘటన మండలంలోని కొత్తకోడూరు వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డులో చోటు చేసుకుంది. స్థానికుల వివరాలమేరకు.. కొత్తకోడూరు రోడ్డు మార్జిన్లో నివసిస్తున్న గిరిజనురాలు నరసమ్మ పూరి గుడిసె గురువారం అర్ధరాత్రి ప్రమాదవశాత్తు దగ్ధమయ్యింది. ప్రమాద సమయంలో ఇంట్లో నిద్రిస్తున్న నరసమ్మకు మంటలు అంటుకున్నాయి. దాంతో ఆమె తీవ్రంగా గాయపడింది. గాయపడిన నరసమ్మ ను చికిత్స నిమిత్తం అంబులెన్సులో నెల్లూరుకు తరలించారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం ఆందోళనకరంగా ఉన్నట్లు తెలిసింది, సమాచారం అందుకున్న ఎస్ఐ జంపాని కుమార్ సిబ్బందితో హుటాహుటిన ఘటనా స్థలికి చేరుకొని సహాయ పనులు చేపట్టారు. ఈ ప్రమాదంలో పూరి గుడిసె పూర్తిగా దగ్ధమయ్యింది.



ఎన్నికల్లో వైసిపి తరపున పోటీ చేస్తాం

ప్రజాశక్తి-కందుకూరు: నెల్లూరు పార్లమెంటు అభ్యర్థిగా కందుకూరు నియోజక వర్గ అభ్యర్థిగా మానుగుంట మహీధర్ రెడ్డి 2024 సార్వత్రిక ఎన్నికలో పోటీ చేస్తునామని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు జిల్లా అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి చెప్పారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వెసిపి అభ్యర్థులుగా తాను పార్ల మెంటుకి, మహీధర్ రెడ్డి శాసనసభకి పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు. ఇటీవల ఆలయ పునర్నిర్మాణం అయిన కందుకూరులోని కందుకూరు గ్రామ దేవత శ్రీ అంకమ్మ తల్లిని దర్శించుకున్నామని చాల అద్భుతంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఆలయ విశిష్టతను ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి వివరించారన్నారు. ఆలయాన్ని చాలా అద్భుతంగా తీర్చిదిద్దారని కొనియాడారు. ఆలయ నిర్మాణానికి రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి రూ.50లక్షలు విరాళం ప్రకటించారు. అనంతరం డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ 2012లోనే కందుకూరు పట్టణంలోని ప్రతి ఇంటికీ మంచినీటి సరఫరా అందించిన ఘనత ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డిని అన్నారు. దూరదష్టి గల నాయకులు మన ఎమ్మెల్యే అని కొనియాడారు.కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..



మాట్లాడుతున్న వేమిరెడ్డి

వినాయక విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి

ప్రజాశక్తి-గుడ్లూరు: సర్కిల్ పరిధిలోని లింగసముద్రం, వలేటివారిపాలెం, గుడ్లూరు మండలాల్లో వినాయక బొమ్మలు ఏర్పాటు చేసుకునేవారు అనుమతులు పొందాలని సిఐ సుబ్బారావు శుక్రవారం తెలియజేశారు. వినాయక విగ్రహాల నిర్వాహకుల కమిటీ ఏర్పాటు చేసుకొని స్థానిక పంచాయతీ కార్యాలయాల్లో విద్యుత్తు అధికారుల దగ్గర అనుమతులు పొంది అనంతరం సిఐ కార్యాలయంలో పరిమిషన్ తీసుకున్న వారే వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా భక్తిశ్రద్ధలతో పూజలు చేసుకోవాలని తెలిపారు. అనుమతులు లేకుండా విగ్రహాలు ఏర్పాటు చేసిన వారిపై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఆరోగ్యమే మహాభాగ్యం

ప్రజాశక్తి-కందుకూరు: టిఆర్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా సాధికారతా విభాగం తరపున విద్యార్థులకు హెల్త్ అవేర్నెస్ ప్రోగ్రాంను కళాశాల సెమినార్ హాల్‌లో శుక్రవారం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ ఎం రవి కుమార్ అధ్యక్షత వహిం చారు. విద్యార్థులను ఉదే శించి మాట్లాడుతూ ఆరోగ్య మే మహాభాగ్యం అనీ, కరోనా అందరికీ పరిశుభ్రతను నేర్పిం దన్నారు. ఇంకా మెరుగైన ఆరోగ్య విషయాలను తెలుసుకొని పాటించాలని, హితవు పలికారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ కె శర్మిష్టారెడ్డి విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ మహిళా ప్రాథమిక ఆరోగ్య అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు.కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఏడుకొండలు నరేంద్ర, మహిళా సాధికారత కన్వీనర్ షేక్ షానాజ్ బేగం , జె.మైత్రి, డాక్టర్లు కె.పద్మావతి, అనూష పాల్గొన్నారు.



విద్యార్థినికి బహుమతి అందజేస్తున్న దృశ్యం



మాట్లాడుతున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి

ఆలయాన్ని సందర్శించిన 'వేమిరెడ్డి'

ప్రజాశక్తి-కందుకూరు: శ్రీ అంకమ్మ తల్లి ఆలయాన్ని రాజ్యసభ సభ్యులు, జిల్లా వైసిపి అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి శుక్రవారం సందర్శించారు. అంకమ్మ తల్లి ఆలయాన్ని ఎంతో అద్భుతంగా నిర్మించారని ఆలయ కమిటీ సభ్యులను అభినందించిన వేమరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆలయ అభివద్ధికి తన వంతుగా రూ50 లక్షలు విరాళం ప్రకటించారు.అలయ నిర్మాణం గురించి విరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రంలో కందుకూరు ఎంఎల్‌ఎ మహీధర్ రెడ్డితోపాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మండల కన్వీనర్లను ప్రకటించిన వైసిపి

ప్రజాశక్తి-కందుకూరు: నియోజకవర్గంలోని అన్ని మండలాలకు వైసిపి మండల అధ్యక్షులను శు క్రవారం ప్రకటించింది. గుడ్లూరు మండల అధ్యక్షుడుగా కాపులూరి కష్ణ యాదవ్, ఉలవపాడు మండల అధ్యక్షుడుగా నన్నం పోతురాజు, వలేటివారిపాలెం మండల అధ్యక్షుడుగా పరిటాల వీరాస్వామి, లింగసముద్రం మండల అధ్యక్షుడిగా పిచ్చాపాటి తిరుపతిరెడ్డి. మండల పార్టీ అధ్యక్షుడిగా గంగవరపు వెంకట్రావు, వైసిపి కందుకూరు పట్టణ అధ్యక్షుడిగా ఎస్‌కె రఫీని నియమిస్తు అదిష్టానం ఉతర్వులు జారీచేపింది.

వైసిపి మండల అధ్యక్షుడిగా పోతురాజు

ప్రజాశక్తి-ఉలవపాడు:

వైసిపి మండల అధ్యక్షుడిగా నన్నం పోతురాజు శుక్రవారం నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అభినందనలు తెలిపారు. పోతురాజు మాట్లాడుతూ తనపై నమ్మకంతో మండలఅధ్యక్ష పదవి ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కందుకూరు నియోజకవర్గం శాసనసభ్యులు మానుగుంట మహేందర్ రెడ్డి కి కతజ్ఞతలు తెలిపారు.

పోలింగ్ కేంద్రాల్లో పరిశీలన

ప్రజాశక్తి-నెల్లూరు

నగర పాలక సంస్థ పరిధిలోని వివిధ పోలింగ్ కేంద్రాలను కమిషనర్ వికాస్ మర్మత్ శు క్రవారం పరిశీలించి అధికారులకు పలు సూచనలు జారీ చేశారు.

స్థానిక మూలాపేట ఈ.ఎస్.ఆర్. పాఠశాల, సంస్కృత పాఠశాల, బాలికోన్నత పాఠశాల, ట్రంక్ రోడ్డు వి.ఆర్ కళాశాల, వి.ఆర్ లా కళాశాల, బారకాస్ మహబూబ్ ఖాన్ పార్కు తదితర మున్సిపల్ ప్రైమరీ, ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన ఆయా కేంద్రాల్లో అవసరమైన మౌలిక వసతులు, ఇతర సదుపాయాలు కల్పించాలని ఎన్నికల అధికారులకు సూచించారు. ఆయన వెంట ఏ.ఈ.ఆర్.ఓలు దేవీ కుమారి, శ్రీనివాసులు, ఇతర అధికారులు, సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది ఉన్నారు.

వైసిపి పతనం ఆరంభం:టిడిపి




మాట్లాడుతున్న టిడిపి నాయకులు కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి



కందుకూరులో

ప్రజాశక్తి-నెల్లూరు: రాష్ట్రంలో వైసిపి అరాచక పాలన ఎక్కువ రోజులు సాగదని, చంద్రబాబు ను అక్రమంగా అరెస్ట్ చేసినప్పుడే ఆ పార్టీకి పతనం ఆరంభమైందని టిడిపి మహిళా నాయకులు పేర్కొన్నారు. నగరంలోని టిడిపి జిల్లా కార్యాలయం ఎదుట మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ రిలే నిరాహార దీక్ష మూడవ రోజుకు చేరుకున్నాయి. శుక్రవారం టిడిపి మహిళా నాయకులు మౌన దీక్ష చేస్తున్న సమాచారం ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి ద్వారా ఫోన్‌లో తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ మహిళా నాయకులును ఉద్దేశించి ఫోన్‌లో మాట్లాడుతూ మహిళలు అందరూ ఇంటింటికి వెళ్లి మ్యానిఫెస్టోను వివరించాలన్నారు. చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేశారని రాష్ట్ర ప్రజలకు అర్దం అయిందన్నారు.. స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా లక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పించామని ఆయన అన్నారు.. అక్కడ శిక్షణ పొందిన వారే హైద్రాబాద్ లో ఐటీ రంగంలో రాణిస్తూ ఉన్నారని బాలయ్య అన్నారు. వైసీపీ గూండాలకి భయపడాల్సిన అవసరం లేదన్నారు.. అందరికీ అండగా ఉంటానని ఆయన అన్నారు. సిటీలో ఎవరికి యే ఆపద వచ్చినా కోటంరెడ్డి మీకు అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. ఆరు నెలల్లో టిడిపి అధికారంలోకి రావడం ఖాయమని బాలకష్ణ ధీమా వ్యక్తంచేశారు. అనంతరం కోటంరెడ్డిని ఉద్దేశించి మాట్లాడుతూ జిల్లా టిడిపి క్యాడర్‌కు అండగా నిలవాలని సూచించారు.

నెల్లూరు :మాజీ సి ఎం నారా చంద్రబాబు నాయుడు జైలు నుంచి విడుదల అయ్యేంత వరకు తాను నల్ల దుస్తులు వేసుకొని నిరసన తెలియజేస్తూ ఉంటానని ఆ పార్టీ నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి పఠాన్ సాబీర్ ఖాన్ పేర్కొన్నారు. శుక్రవారం నగ రంలోని జిల్లా టిడిపి కార్యాలయం ఎదుట చేస్తూ న్న నిరాహారదీక్ష శిబిరానికి చేరుకున్న ఆయన మీడియాతో మాట్లాడుతూ టిడిపి జాతీయ అధ్య క్షుడు, మాజీ ముఖ్యమంత్రి దాదాపు 50 సంవత్స రాల రాజకీయ జీవితంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో గాని నవ్యాంధ్రప్రదేశ్ లో గాని ప్రజలే నా జీవితం అని తమ జీవితం మొత్తం ప్రజలకు అంకితం చేశారన్నారు. అటువంటి వ్యక్తి ని ఈ సైకో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కక్ష సాధింపు చర్యలో భాగంగా నిరూపించలేని ఒక తప్పుడు కేసు బనాయించీ అక్రమంగా అన్యాయం గా జైల్లో పెట్టారన్నారు 16 నెలలు జైల్లో ఉండి దాదాపు 38 కేసులలో నిందితుడిగా ఉండి జైలుకు వెళ్లాను కాబట్టి ప్రతి ఒక్కరూ జైల్లో ఉండాలని మూర?త్వపు ధోరణితో జగన్మోహన్ రెడ్డి ప్రవర్తిస్తున్నారన్నారు ఆఖరకు జగన్మోహన్ రెడ్డి చేసిన మూర?పు చర్య వల్ల తన సొంత పార్టీలో ఉన్న వైసిపి నాయకులు కూడా విస్తరిపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు.



కందుకూరులో ముస్లిముల మద్దతు

పజాశక్తి-కందుకూరు: తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అరెస్టును ఖండిస్తూ, కందుకూరు నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఇన్‌ఛార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు రోజురోజుకు మద్దతు పెరుగుతోంది. ప్రధానంగా యువకులు, మహిళలు, వద్ధులు స్వచ్ఛందంగా తరలివచ్చి దీక్షలకు మద్దతు తెలుపుతున్నారు. సంక్షేమ, అభివద్ధి ఫలాల సారధి చంద్రబాబు నాయుడుకి తోడుగా ఉంటామని ప్రతిజ్ఞ చేస్తున్నారు. కార్యక్రమంలో దివి శివరాం, దామా మల్లేశ్వరరావు, మాదాల లక్ష్మీ నరసింహం, చిలకపాటి మధు, చదలవాడ కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

పజాశక్తి-కందుకూరు: అక్రమ అరెస్ట్ కు గురైన తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు విడుదల కావాలని కోరుతూ పట్టణంలోని ముస్లిం సోదరులు మసీదు, దర్గాల్లో శుక్రవారం ప్రార్థనలు నిర్వహించారు. నియోజవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొని దువా చేశారు. కార్యక్రమంలో మల్లేశ్వర రావు,, షేక్ రఫీ, షేక్ సలాం, షేక్ మున్నా, జియావుద్దీన్, ఫిరోజ్, రూబీ, గౌస్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించండి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు సెంచూరియన్ ప్లైవుడ్ కంపెనీ ద్వారా శిక్షణ, ఉద్యోగ కల్పనకు తమ సంపూర్ణ సహకారం అందించాలని, నియోజకవర్గంలోని రైతులను లాభాయక వ్యవసాయానికి సహకారం అందించే విధంగా చూడాలని కంపెనీ ప్రెసిడెంట్ హిమాన్షు షాను ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి కోరారు. శుక్రవారం ఆయన బద్వేల్ సమీపంలోని సెంచూరియన్ ప్లైవుడ్ కంపెనీని ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి సందర్శించి ప్రెసిడెంట్ హిమాన్షుషా, వారి బృందంతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. సంస్థ తరపున ఆత్మకూరు నియోజకవర్గ యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణతో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చూడాలని వారిని కోరారు. ఆత్మకూరు నియోజకవర్గంలో రైతుల నుంచి సుబాబుల్, జామాయిల్ కొనుగోలు చేసి వారిని ఆర్థికంగా ప్రోత్సహించాలని, దాని ద్వారా వారు కూడా ఆర్థికంగా అభివృద్ధి చేందే అవకాశముందని వారికి సూచించారు.

మతి స్థిమితం లేని మహిళలకు ఆదరణ

ప్రజాశక్తి-బిట్రగుంట : ప్రకాశం జిల్లా సంతనూతలపాడు మండలంలో మతిస్థిమితం లేక ఆదరించేవారు ఎవరూ లేక రోడ్డు మీద తిరుగుతున్న ఇద్దరు మహిళలను ఒంగోలు సఖి సిబ్బంది ద్వార విషయం తెలుసుకున్న భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణ కేంద్రం డైరక్టర్ డాక్టర్ కట్టిపల్లి సింహాద్రి రావు, భవాని చేరదీశారు. కార్యక్రమంలో ఆదరణ కేంద్రం డైరక్టర్ సింహాద్రి రావు పాల్గొన్నారు.

'డయల్ యువర్ డిఎం'లో పాల్గొనండి

ప్రజాశక్తి-కావలి : శనివారం ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు "డయల్ యువర్ డిఎం" కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎపిఎస్ ఆర్‌టిసి కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు తెలిపారు. కావున ప్రజలు, ప్రయాణికులు 9959225643 నెంబర్‌కు ఫోన్ చేయడం ద్వారా ఈ కార్యక్రమంలో పాల్గొని తమ అమూల్యమైన సూచనలు, సలహాలు ఇచ్చి, ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడానికి సహకరించాలని కోరారు.

సైన్స్ టీచర్లకు అవగాహన సదస్సు

ప్రజాశక్తి-కావలి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాస్త్ర సాంకేతిక మండలి (ఆప్ కాస్ట్) ఆధ్వర్యంలో జిల్లా పాఠశాల విద్యాశాఖ సహాయ సహకారాలతో శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కావలి డివిజన్లోని అన్ని యాజమాన్య పాఠశాలలకు చెందిన సైన్స్ ఉపాధ్యాయులకు జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ శాస్త్రీయ ప్రాజెక్టు పోటీలపై అవగాహన నిర్వహించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కావలి డివిజన్ ఉప విద్యాధికారి రఘు రామయ్య మాట్లాడుతూ చిన్నారుల్లో పాఠశాల స్థాయి నుంచి శాస్త్రీయ దృక్పథం అలవాటు చేసే క్రమంలో విజ్ఞాన శాస్త్ర ఉపాధ్యాయుల పాత్ర చాలా ఎక్కువగా ఉంటుందని తెలిపారు. అడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ మారుతీ కేశవ కుమార్, జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ రిసోర్స్ పర్సన్ ఏ ప్రభాకర్, ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు ఎం.వి.రమణయ్య నాయుడు, ఎంఇఒలు వెంకట సుబ్బయ్య, గోవిందయ్య, 155మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం రాష్ట్ర శాస్త్ర సాంకేతిక మండలి జిల్లా సమన్వయకర్త జేవీ రమేష్ సమన్వయంతో జరిగింది.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

ప్రజాశక్తి-జలదంకి : పార్టీలతో పని లేకుండా, కులమతాలకు అతీతంగా, రాష్ట్రంలో ఉన్న, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయాలన్నదే ముఖ్యమంత్రి జగనన్న ధ్యేయమని సచివాలయ కన్వీనర్ ఒంటేరు చిన్న లక్ష్మీనరసారెడ్డి అన్నారు. గురువారం సర్పంచ్ పలుకూరి సీతారావమ్మ, నాయకులు పసుపులేటి ప్రసాద్ తదితరుల ఆధ్వర్యంలో నూతన పెన్షన్లు పంపిణీ చేశారు. మండల కన్వీనర్ చేవూరి జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో జలదంకి మండలంలో వైసిపి బలోపేతం అవుతుందని, ఉదయగిరి ఎంఎల్‌ఎగా పార్టీ రాజగోపాల్ రెడ్డిని గెలిపించేందుకు ప్రజలంతా వైసిపికి అండగా నిలవాలన్నారు. ఒంటేరు పెద్ద లక్ష్మీనరసారెడ్డి, పలుకూరి రవిచంద్ర, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ఎంఎల్‌ఎ విక్రమ్‌రెడ్డి పరామర్శ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు సిండికేట్ ఫార్మర్స్ సొసైటి మాజీ చైర్మన్ నాగులపాటి ప్రతాప్‌రెడ్డిని శుక్రవారం ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి పరామర్శించారు. ఇటీవల హృద్యోగ సమస్యతో చెన్నయ్‌లో చికిత్స పొంది అనంతరం ఆత్మకూరులోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న నాగులపాటి ప్రతాప్ రెడ్డిని ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి వారి నివాసానికి వెళ్లి పరామర్శించి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య పరిస్థితుల గురించి ఆరా తీసి జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఆయనవెంట వైసిపి పట్టణ అధ్యక్షులు అల్లారెడ్డి ఆనందరెడ్డి, పుచ్చలపల్లి రవీంద్రారెడ్డి, నోటి వినయ్ కుమార్ రెడ్డి, తదితర నాయకులు ఉన్నారు.

కొనసాగుతున్న ఎంఆర్‌పిఎస్ దీక్ష

ప్రజాశక్తి-కావలి రూరల్ : స్థానిక తహశీల్దారు కార్యాలయం ఎదుట ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి, ఎంఇఎఫ్ నాయకులు కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు శుక్రవారం 4వ రోజుకు చేరాయి. ఆగస్టు 18వ తేదీ నుండి 22 వరకు జరగనున్న ప్రత్యేక పార్లమెంటు సమావేశాల్లో వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎంఇఎఫ్ నాయకులు మంద వెంకటేశ్వర్లు మాదిగ, ఎంఎస్‌పి నియోజకవర్గ కన్వీనర్ అక్కిలిగుంట ఏసురత్నం మాదిగ, ఎంఎస్‌పి జిల్లా మహిళా ఇన్‌ఛార్జి గేరా జానకి మాల, ఎంఆర్‌పిఎస్ మండల కన్వీనర్ బోయిన మనోహర్ మాదిగ, పట్టణ కన్వీనర్ మంద మహేష్ మాదిగ, ఎంఎస్‌పి మండల కన్వీనర్ తత్తి శివయ్య మాదిగ, ఎంఆర్‌పిఎస్ చేవూరి వరప్రసాద్ తదితరులున్నారు.

పోషణ్ మహోత్సవాలపై అవగాహన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అన్నాపూర్ణపాలెం అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం పోషణ్ మహా వారోత్సవాల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా ఎంపిపి కేత వేణు గోపాల్ రెడ్డి, జెడ్‌పిటిసి పెమ్మసాని ప్రసన్న లక్ష్మి పాల్గొన్నారు. జెడ్‌పిటిసి ప్రసన్నలక్ష్మి, సచివాలయ కన్వీనర్ హజరత్ నాయుడు, ఆత్మకూరు ఐసిడిఎస్ ఎసిడిఒ. పి ఒ సునీత, సూపర్‌వైజర్లు నాగేశ్వరమ్మ, రవమ్మ, నారాయణమ్మ, పంచాయతీ కార్యదర్శి నరసింహులు, మహిళా పోలీస్ శ్రీలత, ఆరోగ్య సిబ్బంది, పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : తల్లీబిడ్డల సంపూర్ణ సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని సిడిపిఒ వచ్చల.లావణ్య పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని యాదవపాలెం అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణీలు, బాలింతలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ వినీషా, ఎఎన్ఎం నూర్జహాన్, అంగన్‌వాడీ కార్యకర్తలు చాంద్ బేగం, తదితరులు పాల్గొన్నారు.

నోట్‌బుక్స్ వితరణ

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణం నివాసులు శ్రీనివాస బుక్‌స్టాల్, నిర్వాహకులు కె.శ్రీనివాసరావు – సునీత దంపతుల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు సంయుక్త 'సేవాసంస్థ సంస్థలకు' ఉన్న పిల్లలకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ చిన్నారులకు బుక్స్ వితరణ చేసిన దాతలకు ధన్యవాదాలు తెలియజేశారు.

బిసిలకు టిడిపి భరోసా

ప్రజాశక్తి-నెల్లూరుఅర్బన్ : భట్రాజు కులానికి మొట్ట మొదటిగా రాష్ట్ర స్థాయిలో విలువలతో కూడిన గుర్తింపును ఇచ్చిన పార్టీ టిడిపి ఒక్కటేనని భట్రాజు సాధికార సమితి జిల్లా కన్వీనర్ కె.మురళీమోహన్ రాజు పేర్కొన్నారు. శుక్రవారం నగర పరిధిలో ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు ఓంకారం వెంకటేశ్వరరాజు, కప్పా శ్రీనివాసరాజు, నన్నయ భట్టు శ్రావణ్ కుమార్ రాజు తదితరులు పాల్గొన్నారు.

పలుచోట్ల ఇంజినీర్స్ డే వేడుకలు



ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి
- ఆంధ్ర ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీర్స్ డే వేడుకలలో ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

నాటి రాతియుగం నుండి నేటి ఆధునిక యుగం వరకు ప్రపంచాభివృద్ధిలో కృషి చేసిన ఇంజనీర్లు ఉన్నత లక్ష్యాలను ఏర్పర్చుకోవడం ద్వారా ప్రస్తుతం మన నివసిస్తున్న ఆధునిక సమాజం ఏర్పడిందని, అదే విధంగా విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పర్చుకుని తమ జీవితంలో ముందుకు సాగాలని ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఆంధ్ర ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీర్స్ డేను పురస్కరించుకుని విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతకు ముందుగా ప్రముఖ ఇంజనీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి కళాశాల యాజమాన్యం, ప్రతినిధులు, విద్యార్థులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ మోక్షగుండం విశ్వేశ్వరయ్య మైసూరులో జన్మించినప్పటికీ ఆంధ్రప్రదేశ్‌లో అనేక రకాల ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టి అందరికీ ఆదర్శంగా నిలిచారన్నారు. ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ఏర్పాటు చేసుకున్న లక్ష్యం మేరకు కష్టపడితే విజయం తప్పక వరిస్తుందని పేర్కొన్నారు. తాను ఆత్మకూరు నియోజక వర్గ శాసనసభ్యునిగా ఎన్నికైన అనంతరం నియోజకవర్గ సమగ్రాభివృద్ధిని లక్ష్యంగా ఏర్పాటు చేసుకున్నానని, ఆ లక్ష్య సాధన కోసం కృషి చేస్తున్నట్లు వివరించారు.

ఆత్మకూరు నియోజకవర్గం నుండి ఎంతో మంది ఉన్నత చదువుల్తో అత్యున్నత పదవుల్లో ఉంటూ ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు శ్రమిస్తున్నారని, వారిలో గుండ్రా సతీష్ రెడ్డి, ఎంఎస్‌ఐ జొన్నలగడ్డ పద్మావతి, తన తండ్రి మేకపాటి రాజమోహన్ రెడ్డి, బొల్లినేని కృష్ణయ్యనాయుడు ఇలాంటి వారిని ఉదాహరణలుగా చేసుకోవచ్చని, మెట్ట ప్రాంతంలో ఉంటూ కనీస మౌలిక సదుపాయాలు లేని రోజుల్లో కూడా వారి తమ చదువుతో, రాణించాలనే పట్టుదలతో ఇంతటి స్థాయికి చేరగలిగారని, విద్యార్థులు అందరూ ఇలాంటి ఆసక్తిని పెంపొందించుకోవాలని సూచించారు. ఆత్మకూరు సమగ్రాభివృద్ధిలో భాగంగా తాము నియోజకవర్గంలో పుట్టి ఉన్నత ఉద్యోగులు చేస్తూ వేరేవేరే ప్రాంతాల్లో ఉంటున్న వారందరిని ఆత్మకూరు డెవలప్‌మెంట్ ఫోరం ద్వారా ఒక తాటిపైకి తీసుకొచ్చి మన ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు వివరించారు. అనంతరం పలువురు విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానాలు ఇస్తూ ముఖాముఖి కార్యక్రమాన్ని ముగించారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం కడనూతల గ్రామంలో ఉన్న రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకొని ఇంజనీర్స్ డేను శుక్రవారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పివిఎస్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంజనీర్స్ డే సందర్భంగా కావలిలో పబ్లిక్ హెల్త్ సబ్‌డివిజన్‌లో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న కైలా విజయలక్ష్మి ముఖ్య అతిథిగా కళాశాలకు ఆహ్వానించి సన్మానించినట్లు తెలిపారు. విద్యార్థులు విశ్వేశ్వరయ్యను ఆదర్శం గా తీసుకొని గొప్పవారు కావాలని కోరారు. కార్యక్రమంలో పరిపాలన అధికారి ఆర్ వి రమణారెడ్డి, అన్ని విభాగాల అధిపతులు, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్తలు ఏ కిరణ్ కుమార్, వై కిరణ్ కుమార్, ఎన్ఎస్ఎస్ వలంటీర్లున్నారు.



ఉదయగిరిలో..

ప్రజాశక్తి-ఉదయగిరి : ఉదయగిరి పట్టణంలోని జల వనరుల శాఖ కార్యాలయంలో శుక్రవారం ఇంజనీర్స్ డే వేడుకలను ఇరిగేషన్ శాఖ అధికారులు చంద్రమౌళి, వేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మోక్షగుండం విశ్వేశ్వరయ్య చేసిన సేవలకు అద్భుత కట్టడాలె నిదర్శనమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆయనను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని కోరారు. అనంతరం సిబ్బందికి, అనుచరులకు స్వీట్లు చాక్లెట్లు పంచిపెట్టారు.


ప్రజాశక్తి-కావలి : ఇంజనీరింగ్ విద్యను అభ్యసించే ప్రతి విద్యార్థికి మోక్షగుండం విశ్వేశ్వరయ్య మార్గదర్శకుడని డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాల కరెస్పాండంట్ దామిశెట్టి సుధీర్ నాయుడు పేర్కొనారు. శుక్రవారం కళాశాల ఆవరణంలో మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి పురస్కరించుకుని జరిగిన ఇంజనీర్స్ డే సందర్భంలో మోక్షగుండం విశ్వేశ్వరయ్య విగ్రహానికి పులమాల వేసి, ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఒక ఇంజనీర్‌గా దేశంలో నీటి ప్రాజెక్టులు, రహదారుల నిర్మాణం లాంటి కార్యక్రమాలలో కీలక పాత్రను పోషించి ఆధునాతనమైన సాంకేతిక సేవలు అందించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి. వి. రావు, కళాశాల పరిపాలనాధికారి జి.రమేష్ బాబు, ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ కళాశాల అధ్యాపకులు, వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.



ఇంజనీర్లను సత్కరిస్తున్న పెన్షనర్ల సంఘం

ప్రజాశక్తి-కావలి : రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో ఇంజినీర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం స్థానిక పెన్షనర్ల భవనంలో విశ్రాంత ఇంజినీర్లు గంగిశెట్టి వెంకటసుబ్బయ్య, గట్టుపల్లి శ్రీరామమూర్తి, రావి కోటిరెడ్డి, రవీంద్రలను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాలేసి, ఘన నివాళు లర్పించారు. ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పెన్షనర్ల సంఘం అధ్యక్షులు ఆకుల రమణయ్య, పూడితాకు రవికుమార్, సాయిరాంసింగ్, యేపూరు రమణయ్య, ఇమ్మాన్యుయేల్, చాకలకొండ శారద, ఆదిశేషులు, యెహోష్వారావు, సాబ్జాన్, సుధాకర్, తదితర సభ్యులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - కావలి : స్థానిక విట్స్ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ మధుకర్ ఆధ్వర్యంలో శుక్రవారం మోక్షగుండం శిశ్వేశ్వరయ్య య జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ దత్తాత్రేయశర్మ పూలమాలేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆర్‌టిసి డిపో మేనేజరు ఆర్.శ్రీనివాసులు, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ డి.రవి ప్రకాష్, పురప్రముఖులు దామోదర నాయుడు, విట్స్ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సునీల్, కళాశాల చైర్మన్ దొడ్ల విద్యాధర్‌రెడ్డి, అకడమిక్ డైరక్టర్ డాక్టర్ ప్రత్యూషారెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మస్తాన్‌కు యుటిఎఫ్ ఘన సన్మానం

ప్రజాశక్తి-అనంతసాగరం

అనంతసాగరం మండల యుటిఎఫ్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడైన ఎస్‌ఐ మస్తాన్‌కు ఘన సన్మానం నిర్వహించారు. ఈ సన్మాన కార్యక్రమానికి యుటిఎఫ్ మండల అధ్యక్షులు మద్దిబోయిన వెంకటేశ్వర రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ మస్తాన్ ఎంతో నిబద్ధతతో క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ విద్యార్థులను చక్కటి నైపుణ్యంతో విద్యాబోధన చేసేవారని తెలిపారు. ఆయన విద్యార్థుల తల్లిదండ్రులతో సాన్నిహిత్యం ఏర్పాటు చేసుకుని వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయడానికి అవకాశం కల్పించేవారన్నారు. అలాగే తను ఉపాధ్యాయ వృత్తి స్వీకరించినప్పటి నుంచి యుటిఎఫ్ సంఘంలో పనిచేస్తూ సంఘానికి కూడా ఎంతో మంచిపేరు తీసుకొచ్చారన్నారు. యుటిఎఫ్ మండల కార్యదర్శి ఎస్‌కె సాదిక్, జెవివి జిల్లా నాయకులు వేణు పెంచలయ్య, యుటిఎఫ్ సీనియర్ నాయకులు ఖాజా మొహిద్దీన్, పాపిశెట్టి నరసింహులు, ఎస్‌డి వలిఅహ్మద్, ఉపాధ్యాయులున్నారు.

విద్యార్థులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-సంగం

జిల్లా పరిషత్ హై స్కూల్‌లో కెనరా బ్యాంక్ మేనేజర్ అశోక్ కుమార్ కెనరా విద్యా జ్యోతి పథకంలో భాగంగా శుక్రవారం విద్యార్థులకు ఆర్థికసాయం అందించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బుజ్జయ్యతో కలిసి పాఠశాలలో ప్రతిభ కనబరిచిన 6,7,8,9,10 తరగతుల విద్యార్థులకు రూ.20వేల ఆర్థికసాయాన్ని అందించారు. విద్యార్థులను ఆర్థికంగా ఆదుకోవడంతో పాటు విద్యార్థులను విద్యపరంగా ప్రోత్సహించడానికి కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో ఇటువంటి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో కెనరా బ్యాంక్ పిఒ అజయ్‌కుమార్, ఉపాధ్యాయులున్నారు.

మట్టి వినాయక ప్రతిమలు వాడండి : జెవివి

ప్రజాశక్తి-కావలి : మట్టితో తయారు చేసిన వినాయక ప్రతిమలతో పూజలు జరుపుకొని "వినాయక చవితి పండుగ" సందర్భంగా కావలి పట్టణ, పరిసరాల ప్రజలకు పర్యావరణాన్ని పరిరక్షించాలని కావలి పట్టణ జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు తోట.వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. 'ప్లాస్టర్ ఆఫ్ పారిస్'తో తయారు చేయబడిన పెద్దపెద్ద వినాయక విగ్రహాల వల్ల, అదేవిధంగా వినాయక విగ్రహాలను రంగు రంగులుగా తీర్చిదిద్దడానికి వాడే కెమికల్స్ వల్ల, వాతావరణం ముఖ్యంగా భూమి, నీరు కాలుష్యమవుతున్నవని తెలిపారు. ప్రజలు ముఖ్యంగా పిల్లలు అనారోగ్య పాలయ్యేదానికి అవకాశం ఉందన్నారు. ప్రజలు ఆ వినాయక విగ్రహాలను 'మట్టి'తో తయారుచేసి పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరుతున్నామన్నారు.

బిసి బాలుర వసతి గృహంలో తనిఖీ

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలోని బిసి బాలుర వసతి గృహంలో శుక్రవారం కావలి బిసి వెల్ఫేర్ అసిస్టెంట్ అధికారి సుధాకర్ తనిఖీ చేశారు. హాస్టల్లో విద్యార్థులకు ఉన్న సౌకర్యాలు గురించి వార్డెన్ రమేష్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రికార్డులను పరిశీలించి విద్యార్థులకు అందించాల్సిన సౌకర్యాలు భోజనంపై పలు సూచనలు చేశారు. అనంతరం గ్రామ సర్పంచ్ కొండే పోగు దిలీప్ కుమార్ ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు.

అక్రమ కట్టడాలు అడ్డగింత

ప్రజాశక్తి-ఉదయగిరి : స్థానిక ఎస్‌టి కాలనీ సమీపాన సర్వే నెంబర్ 1282 /4లో 1.88 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించి భారీ ప్రహరీ, ఇంటి నిర్మాణాలు చేపడుతున్న కట్టడాలను తహశీల్దార్ జగదీష్ బాబు తమ సిబ్బందితో అడ్డుకున్నారు. శుక్రవారం స్థానిక పట్టణంలోని ఎస్‌టి కాలనీలో జరుగుతున్న అక్రమ కట్టడాలని పరిశీలించారు. అనంతరం డైక్లాట్, రికార్డులను పరిశీలించి ప్రభుత్వ భూమిగా గుర్తించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయగిరికి చెందిన కొంతమంది ఆక్రమణదారులు ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి సంబంధిత అధికారులకు తెలియకుండా భారీ ప్రహరీలు, ఇంటి నిర్మాణాలు నిర్మించారన్నారు. ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసిన వారిపై క్రిమినల్ చర్యలు చేపడతామన్నారు. ఈ స్థలంలో ప్రభుత్వ బోర్డును ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో విఆర్‌ఒ అంజాద్ పాల్గొన్నారు.

పి.పి.రావు ఆదర్శ ప్రాయుడు

ప్రజాశక్తి-కావలి : సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది న్యాయశాస్త్ర కోవిదుడు రాజ్యాంగా నిపుణులు పవని పరమేశ్వర రావు న్యాయవాది వృత్తికి వన్నె తెచ్చిన్నారని లోక్ అదాలత్ సభ్యులు ఎం.మాలకొండారెడ్డి తెలిపారు. కావలి పట్టణం ముసునూరు ఏపి గిరిజన గురుకుల బాలికల పాఠశాల ఆవరణంలో పద్మ భూషణ్ పి.వి.రావు 6వ వర్ధంతి సందర్భంగా న్యాయశాస్త్రంపై అవగాహన సదస్సును నిర్వహించారు. అనంతరం పి.పి.రావు చిత్రపటానికి పాఠశాల ప్రిన్సిపాల్ సుజాత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాలలతో నివాళులర్పించారు.

వైసిపి కన్వీనర్‌గా తిరుపతిరెడ్డి ఎన్నిక



ప్రజాశక్తి-లింగసముద్రం : వైసిపి మండల కన్వీనర్‌గా పిచ్చపాటి తిరుపతిరెడ్డిని మూడో సారి నియమించారు. దాంతో శుక్రవారం తిరుపతిరెడ్డి తనమీదా నమ్మకం ఉంచి మూడవసారి కన్వీనర్‌గా ఎంపికకు సహకరించిన ఎంఎల్‌ఎ మానుగుంట మహీధర్‌రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. జెసిఎస్ కన్వీనర్ వరికూటి క్రిష్ణారెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ షఫి, వైసిపి నాయకులు సూరం కొండారెడ్డి, వంకాయల పాటి వెంకటేశ్వర్లు, ఉండేలా ఆదినారాయణ, మట్టే నాగేశ్వర రావు, కొల్వపల్లి శ్రీకాంత్,మైలా కేశవరావు, కేశంరెడ్డి కృష్ణారెడ్డి, బట్టరుశెట్టి రాఘవనాయుడు, పురిమిట్ల శ్రీనివాసులు తిరుపతిరెడ్డికి అభినందనలు తెలిపారు.

కొనసాగుతున్న టిడిపి రిలే నిరాహార దీక్షలు



దీక్షలో పాల్గొన్న ఎంఎల్‌ఎ ఆనం రామనారాయణరెడ్డి

ప్రజాశక్తి-మర్రిపాడు

టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా మండల కేంద్రంలో నాయకులు ఆరికట్ల జనార్ధన్ నాయుడు అధ్యక్షతన జరిగిన రిలే నిరాహార దీక్షలో వెంకటగిరి ఎంఎల్‌ఎ ఆనం రామనారాయణరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ ఆనం మాట్లాడుతూ రిలే నిరాహార దీక్షలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొనడంతో ఆయన ఆనందం వ్యక్తం చేశారు. వైసిపి ప్రభుత్వంలో అక్రమంగా అరెస్టు కాబడి రిమాండ్‌లో ఉన్న చంద్రబాబు నాయుడు సామాన్యమైన వ్యక్తి కాదన్నారు. ఉమ్మడి ఎపికి 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా, 14 ఏళ్ల ప్రతిపక్ష నాయకులుగా ఉన్నారని, ఐదు దశాబ్దాల వ్యక్తిగత రాజకీయం కలిగిన ఉద్దండుడు చంద్రబాబు అని, అటువంటి వ్యక్తిని అరెస్టు చేయడమంటే తన గోతిని తానే తవ్వుకున్నట్లు పేర్కొన్నారు. ఒకవేళ తప్పు జరిగి ఉంటే ఏం జరిగింది.. ఎక్కడ జరిగింది.. దాని వివరాలను అధికార యంత్రాంగాన్ని అడిగి ఆరోపణలు పొందుపరిచిన నోటీసులు ఇవ్వాలని, ఆయన సమాధానం సంతృప్తి చెందకపోతే, సమాధానం సరిగా లేదు నోటీసులిచ్చి కోర్టుకు హాజరు పర్చాల్సిన బాధ్యత అధికారులదన్నారు. మాజీ ముఖ్యమంత్రిపై చర్యలు తీసుకోవాలంటే రాజ్యాంగం ప్రకారం మొదట గవర్నర్‌ను సంప్రదించి అనుమతి తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో టిడిపి ఆత్మకూరు నియోజకవర్గ పరిశీలకులు బుల్లెట్ రమణ, రాష్ట్ర కార్యదర్శి దావా పెంచలరావు, మండల నాయకులు శాఖమూరి నారాయణ, మాజీ మండలాధ్యక్షులు కటారి రమణయ్య, ఆత్మకూరు నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జి నలిశెట్టి శ్రీధర్, మండల అధ్యక్షురాలు ప్రమీల, టిడిపి నాయకులు తుమ్మల చంద్రారెడ్డి, వెంకట సుబ్బారాయుడు, రాపూరు సుందరరామిరెడ్డి, సడ్డా రవీంద్రరెడ్డి, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు గాలిబోయిన లక్ష్మీనరసయ్య,, భీమవరం సొసైటీ మాజీ చైర్మన్ యర్రమళ్ళ చిన్నా రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జైలు నుండి క్షేమంగా బయటకు రావాలని ఉదయగిరి టిడిపి శ్రేణులు శుక్రవారం చిన్న మసీదులో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్కిల్ డెవలప్మెంట్ స్కామ్‌లో అక్రమంగా మాజీ ముఖ్యమంత్రిపై కేసులు బనాయించి జైలుకు పంపించడం దారుణమన్నారు. కడిగిన ముత్యంల చంద్రబాబు జైలు నుంచి బయటకు వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఏ తప్పు చేయకుండానే వైసిపి ప్రభుత్వం కక్ష కట్టి కావాలనే చంద్రబాబుని అరెస్టు చేయడం దారుణమంటూ మండిపడ్డారు. మంగళవారం 19వ తేదీన తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్‌లో చంద్రబాబుకు మద్దతుగా రిలే నిరాహార దీక్షలు చేపడతామన్నారు.

ప్రజాశక్తి-కావలి : కావలి నియోజకవర్గ టిడిపి కార్యాలయం వద్ద రిలే నిరాహార దీక్షలు శుక్రవారం మూడవ రోజు కొనసాగు తున్నాయి. నియోజవర్గ ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో బోగోలు మండల, పట్టణ పార్టీ శ్రేణులు దీక్షలో ఇన్‌ఛార్జితో కలిసి కూర్చున్నారు. మాజీ ముఖ్యమంత్రి, టిడిపి అధినేత నారా చంద్ర బాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా మూడవ రోజు దీక్షలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వందలాదిగా తరలివచ్చారు. జిల్లా తెలుగు రైతు ఉపాధ్యక్షులు బొట్లగుంట శ్రీహరి నాయుడు సమక్షంలో అధిక సంఖ్యలో మాలేపాటికి సంఘీభావం తెలియజేస్తూ వారందరూ దీక్షలో కూర్చున్నారు. అధిక సంఖ్యలో పాల్గొన్న పార్టీ శ్రేణుల నినాదాలతో కార్యాలయ ప్రాంగణం దద్దరిల్లింది. సుబ్బానాయుడు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో టిడిపి అధికారంలోకి రావడం ఖాయమని ఇంతకు ఇంత గుణపాఠం చెబుతామన్నారు.

ప్రజాశక్తి-కావలి : కావలి నియోజకవర్గంలోని బోగోలు మండల టిడిపి నాయకులు, పట్టణ పార్టీ శ్రేణులతో రిలే నిరాహార దీక్ష భారీ జన సందోహంతో నిర్వహించారు. శుక్రవారం సందర్భంగా కావలి పట్టణ రైల్వే రోడ్డులోని జామియా మసీదులో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. దువా అనంతరం సుబ్బానాయుడు మాట్లాడుతూ ప్రతి ఊరునుంచి దీక్షలకు తరలివస్తున్నారని, వీరందరూ అభిమానమే ఆయనకు అండగా ఉంటుందని, ఆయన త్వరగా విడుదల కావాలని అల్లాని వేడుకున్నారు. తెలుగు రాష్ట్రాల అభివృద్ధిలో కీలకపాత్ర పోషించిన వ్యక్తి, లక్షల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు సృష్టించిన చంద్రబాబు నాయుడు రాజకీయ కక్షతో జైల్లో ఉండటం చూస్తుంటే బాధగా ఉందన్నారు. మనమందరం ఒక్కటిగా నిలిచి బాబును కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.

ప్రజాశక్తి-జలదంకి : మాజీ ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుని రాజకీయంగా ఎదుర్కోలేకనే రాజకీయ కక్షతో అరెస్టు చేశారని జలదంకి మండల ప్రజా పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు తలపనేని మధుసూదన్ రావు ఆరోపించారు. కార్యక్రమానికి మద్దతుగా జనసేన ఉదయగిరి నియోజకవర్గ నాయకులు నిమ్మలపల్లి రామ్ చైతన్య ఆ పార్టీ కార్యకర్తలు రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. కార్యక్రమంలో గంట అశోక్, కొల్లా రాధాకృష్ణ, దివి బాబయ్య, అంబటి హరిప్రసాద్ నాయుడు, ముచాలా మధుసూదన్ రెడ్డి, ఉమామహేశ్వర రెడ్డి, కాసు చెంచునాయుడు, మద్దూరి శ్రీనివాసుల రెడ్డి, కె.మార్కండేయులు, చేవూరి రాజేష్, గోగుల మాలకొండయ్య, మహిళలు వీరనారాయణమ్మ, నవనీతమ్మ, ఎస్ వెంకమ్మ, ఒంగోలు లక్ష్మమ్మ, వి.సుభాషిణి పాల్గొన్నారు.

'జగనన్న ఆరోగ్య సురక్ష' ప్రారంభం

ప్రజాశక్తి-మర్రిపాడు

మండల స్థానిక కేంద్రంలో శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి ఆదేశాల మేరకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని మండల మాజీ కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులు నాయుడు ప్రారంభించారు. ఆయన మిక్సిడ్ కాలనీలో ఎంపిడిఒ మస్తాన్ ఖాన్, వైద్యాధికారి గోపీనాథ్‌తో కలిసి ఆరోగ్య సమస్యలపై డోర్ టు డోర్ సర్వే కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే వైద్యులు ప్రతి ఇంటికి వెళ్లి ఏడు రకాల వైద్య పరీక్షలు వారి ఆరోగ్య సమస్యలను బట్టి పరీక్షలు చేసుకోవాలన్నారు. తీవ్ర అనారోగ్య సమస్యలు ఉన్నవారికి పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో భీమవరం సొసైటీ అధ్యక్షులు సోమల మాధవరెడ్డి, సచివాలయ కన్వీనర్లు నర్సింహులు, నరసమ్మ, గృహసారథులు రత్తయ్య, ఓబులేసు, నాయబ్, వలంటీర్లు సురేష్, పద్మ, తరుణ్, సునీల్, స్థానిక వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


ప్రజాశక్తి-ఉదయగిరి : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై ఎంపిడిఒ దేవరకొండ ఈశ్వరమ్మ శుక్రవారం సచివాలయ ఆరోగ్య మండల పరిషత్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. మండల పరిధిలోని శకునాలపల్లి, కిష్టంపల్లి, నేలటూరు సచివాలయాల్లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా వారికి కేటాయించిన గ్రామాలలో ఇంటింటికి వెళ్లి ఆరోగ్య స్థితిగతులను తెలుసుకోవాలన్నారు. ఆరోగ్య వైద్యాధికారులు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వీలుగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు ఆరోగ్య సిబ్బందిని రెండు భాగాలుగా విభజించామని వారికి కేటాయించిన గ్రామాలలో అడుగు పెట్టేటప్పుడు పంచాయతీ పాలకులు, ప్రజా ప్రతినిధులు తప్పక సహకరించాలని కోరారు. అనంతరం శకునాలపల్లి సచివాలయంకు సందర్శిన్ కు వచ్చిన ఎంపిడిఒను కార్యదర్శి కరీముల్లా ఆధ్వర్యంలో సిబ్బంది ఘనంగా సన్మానించారు.

నిందితుడు అరెస్ట్

ప్రజాశక్తి-వరికుంటపాడు


మండలంలో ఆగస్టు 23న జరిగిన ఆరేళ్ల దివ్యాంగా బాలికపై అత్యాచారం చేసిన సంఘటనలో నిందితుడు సవరం మాల్యాద్రిని శుక్రవారం అరెస్టు చేసినట్లు కావలి డిఎస్‌పి వెంకటరమణ తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్లో విలేకరులతో ఆయన మాట్లాడుతూ వరికుంటపాడు ఎస్‌టి కాలనీకి చెందిన ఓ మహిళ తన దివ్య కుమార్తెను తీసుకొని ఆగస్టు 23న సరుకులు తీసుకునేందుకు సెంటర్‌కు నడిచి వెళుతుండగా అదే కాలనీకి చెందిన సవరం మాల్యాద్రి వారితో కలిసి వెళ్లాడు. తల్లి దుకాణం వద్ద ఉంచి బాలికకు చాక్లెట్లు కొనిస్తానని మాయమాటలు చెప్పి తీసుకొని వెళ్లాడు అన్నారు. ఎంతసేపటికీ రాకపోవడంతో తల్లి వెతుకుతుండగా పెట్రోల్ బంకు సమీపంలోని కనియంపాడు రోడ్ నుండి మాల్యాద్రి తీసుకురావడం గమనించిన తల్లి నిలదీసిందన్నారు. బాలిక మూగ సైగల ద్వారా జరిగిన సంఘటనను తల్లికి చెప్పిడంతో అత్యాచారం జరిగినట్లు గుర్తించిన ఆమె స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిందన్నారు. మాల్యాద్రి పరారీలో ఉండడంతో తమ సిబ్బంది ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారన్నారు. శుక్రవారం నిందితుడిని కాలనీలోని తన ఇంటికి వచ్చాడనే సమాచారం మేరకు సిబ్బంది అతనిని అరెస్టు చేసినట్లు తెలిపారు. నిందితుడిని కోర్టుకు హాజరు పరచడం జరిగిందన్నారు. ఈ కేసులో నిందితుడిని పట్టుకునేందుకు కృషి చేసిన ఉదయగిరి సిఐ గిరిబాబు, వరికుంటపాడు ఎస్‌ఐ విజయ్ శ్రీనివాసులును అభినందించారు. ముఖ్యంగా చిన్నపిల్లలపై తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సమావేశంలో ఉదయగిరి సిఐ గిరిబాబు, ఎస్‌ఐ విజయ శ్రీనివాసు, సిబ్బంది పాల్గొన్నారు.

నగదు ప్రోత్సాహకాలు పంపిణీ



ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని చుంచులూరు ఉన్నత పాఠశాలలో గత సంవత్సరం జరిగిన పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించిన నవ్య శ్రీ, ఆకాష్, చంద్రికలకు తాళ్లూరు శ్రీనివాసులు జ్ఞాపకార్థం చుంచులూరు గ్రామానికి చెందిన విశ్రాంత ప్రధానోపాధ్యాయురాలు ముక్కు ప్రమీల, ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు వరుసగా రూ.7వేలు, రూ.5వేలు, రూ.3 వేల వంతున నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుధాకర్ మాట్లాడుతూ దాతల సహకారాన్ని అందిపుచ్చుకొని విద్యార్థులు మరింతగా రాణించిగొప్ప స్థాయికి ఎదగాలన్నారు. దాత ముక్కు ప్రమీల మాట్లాడుతూ విద్య ద్వారానే జీవితంలో వెలుగులు వస్తాయని, కావున విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, కష్టపడి చదివే విద్యార్థులకు సహాయం చేయడానికి తామెప్పుడూ ముందుంటామన్నారు. కార్యక్రమంలో కలిశెట్టి రాజేంద్రకుమార్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

మరోసారి వైసిపి మండల కన్వనర్‌గా చేవూరి



ప్రజాశక్తి-జలదంకి : జలదంకి మండల వైసిపి కన్వీనర్‌గా చేవూరు జనార్దన్ రెడ్డి నియామకంపై మండలం లోని ఆయన అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రాజకీయాలలోకి వచ్చిన తర్వాత ఆయన రాజకీయంగా ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొన్నారు. ఆయన సతీమణి సులోచనమ్మ సోమవరప్పాడు పంచాయతీ సర్పంచ్‌గా ఉన్నారు. వైసిపి కేంద్ర కార్యాలయం జలదంకి కన్వీనర్‌గా చేవూరిని నియమిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేయడంతో, ఇటీవల మండల కన్వీనర్ మార్పు జరుగుతుందంటూ వచ్చిన ఊహాగానాలకు తెరపడినట్లైంది.